http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 27 జనవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## హైదరాబాద్‌లో హెల్త్ హబ్

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు
- శంషాబాద్ పరిసరాల్లో హెల్త్‌టూరిజం హబ్
- విదేశీ రోగులకు అనుగుణంగా ఏర్పాటు
- స్థలాలకోసం అధికారులు కసరత్తు

# త్వరలోనే సన్నబియ్యం

- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు
- ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసింది
- భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతటి అనుబంధం ఉంది
- ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తాం
- పేదలంతా ఎక్కడున్నా రేషన్ కార్డు తీసుకోండి
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పంపిణీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



**నారాయణపేట జిల్లా:**

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన రూ.11.80 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. 734 మందికి రైతు భరోసా చెక్కులను రేవంత్ పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసిందని అన్నారు. భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతంటి అనుబంధం ఉందని తెలిపారు. నేడు నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రానికి కొడంగల్ నుంచి అంకితం చేస్తున్నామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం - మిగతా3లో

## ఘనంగా గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సైనిక అమరవీరులకు మోదీ నివాళి





## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం!

- ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్‌వీ 15ఎఫ్ రాకెట్!
- జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది
- ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది
- ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది.

## కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు
- గజ్వేల్ రూపు రేఖలు మారినాయని.. ఎన్నిరోజులైనా గజ్వేల్ చరిత్రలో మీ పేరు నిలిచిపోతుంది
- కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క పనైనా జరిగిందా
- కాంగ్రెస్ వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి బంద్ అయిపోయింది



**గజ్వేల్**

కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చినవా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. దావోస్ పోతే కూడా కేసీఆర్ యాది కోస్తున్నాడు నీకు అని అన్నారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్ ను తిట్టుడు తప్పా చేసిందేమి లేదంటే అది మీకు పరిపాలన చేతగాని తనానికి పరాకాష్ట అని విమర్శించారు. అప్పుడేమో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ముక్కోటి దేవుళ్లను మోసం చేసిండని.. ఈ రోజేమో గణతంత్ర దినోత్సవం సాక్షిగా అందరికీ ఇస్తానని చెప్పి మళ్ళీ కొందరికే అని అంబేద్కర్‌ను - మిగతా3లో



# వ్యవసాయం వెన్నెముకగా..

**జయ జయహే తెలంగాణ గీతం**

**దావోస్ ఒప్పందాలతో రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది**

- పరేడ్ గ్రౌండ్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- జూబ్లీహిల్స్ నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది
- సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుంది
- తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోంది
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

*"ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం. వ్యవసాయం రాష్ట్ర ఆర్థికరంగానికి వెన్నెముక. 25 లక్షల మందికి పైగా రైతుల రుణాలు మాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం."*

– జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

3

# వ్యవసాయం వెన్నెముకగా





సాంస్కృతిక వారసత్వంతో, ప్రజా స్వామ్య ఆచారాలతో తెలంగాణ ముందుకు వెళ్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, తక్షణ అవసరాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగించిన గవర్నర్ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలిపారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిందన్నారు.

సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిందని, సర్వే ఆధారంగా కొత్త విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుందని స్పష్టం చేశారు.ఇవాళ నాలుగు పథకాలను ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా అడుగులు వేసే రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం అని గవర్నర్ బిష్ణుదేవ్ వర్మ హామీ ఇచ్చారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజా కవి అందె శ్రీ రాసిన ప్రసిద్ధ గీతం జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించబడిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్?లో జరిగిన గణతంత్ర దినోత్సవాలలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉందని, ఈ ప్రభుత్వ హయాంలో గత ఏడాది వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించడంలో తెలంగాణ గొప్ప ఘనతను సాధించింది అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. ఆర్థిక భారాలను తగ్గించడానికి 27 రోజుల్లోనే 2 లక్షల రూపాయల పంట రుణ మాఫీని అమలు చేసిందని స్పష్టంచేశారు. పంట రుణ మాఫీ ప్రయోజనం 25 లక్షల 35 వేల 934 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు. రైతు భరోసాతో ఏటా ఎకరానికి రూ.12,000 పెంచిన ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి పెట్టడానికి భరోసా ఇస్తుందన్నారు.

### యువతక ఉజ్వల భవిష్యత్తుకు

తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తోందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపించడం ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ప్రపంచ స్థాయి శిక్షణను అందించడం సాధ్యమవుతుందన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే వారిని ప్రోత్సహించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ సంవత్సరం బీసీల సంక్షేమం కోసం రూ. 9200 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు.

ఉచిత విద్యుత్ సరఫరా

సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలు, లింగమార్పిడిదారులకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, తెలంగాణ అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటు మొదలైన ఆరు పరివర్తన హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

సంక్షేమం, ఆహార భద్రత, గృహనిర్మాణం వంటి బహుళ రంగాలకు ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిరాశ్రయులైన, అర్హత కలిగిన కుటుంబాలు ఇళ్ళు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. 2024-2025లో రూ.22,500 కోట్ల బడ్జెట్‌తో 4,50,000 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేయాలని, రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

### మౌలిక సదుపాయాల అభివృద్ధి

తెలంగాణ వృద్ధికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇప్పటికీ కీలకమైనదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ స్థిరమైన పట్టణ రవాణాను నిర్ధారిస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం కనెక్టివిటీ రాష్ట్రాన్ని మరో స్థాయికి తీసుకెళతాయన్నారు.

దావోస్ శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందాలు లక్షా డెబ్బయి ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులను తీసుకువచ్చాయన్నారు. ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఔషధాలు, స్థిరమైన అభివృద్ధికి కేంద్రంగా తెలంగాణ ఖ్యాతిని పటిష్టం చేశాయన్నారు. ఈ ప్రయత్నాలు 49,500 ఉద్యోగాలను సృష్టించి తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని ముందుకు తీసుకెళతాయని ఆకాంక్షించారు. వ్యాపారం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా, రాష్ట్రం పారిశ్రామిక నైపుణ్యంలో అగ్రగామిగా మారడంతో పాటు, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూనే ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఐటీ, ఫార్మా పరిశ్రమలలో జీసీసీఎస్ కేంద్రంగా మారిందన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన దార్శనికతను కూడా ప్రారంభిస్తోందన్నారు.


### క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను రూపొందించిందన్నారు. ఇది రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన, నమ్మకమైన, సరసమైన విద్యుత్తును అందించడానికి ప్రయత్నిస్తూనే రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కూడా ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ఇది తెలంగాణను సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నాల్గవ నగరంలో విశాలమైన 200 ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన ఏఐ నగరాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# త్వరలోనే సన్నబియ్యం

-మొదటిపేజీ తరువాయి

చంద్రవంచలో ఇవాళ(ఆదివారం) 4 పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇక్కడి నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పథకాలను చంద్రవంచ నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో తాను సీఎం అయ్యానని.. తాను ఇప్పుడు సమయం కేటాయించ లేకపోయినా.. కొడంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.




### రుణమాఫీ చేశాం..

దేశమంతటా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామన్నారు. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావు అని చెప్పారు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని గుర్తుచేశారు.

### గత ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వలేదు

భూమిలేని పేదలను ఆదుకునేందుకు రైతుభరోసా తీసుకువచ్చామన్నారు. కూలీ పనిచేసే పేదలకు రైతుభరోసా కింద రూ.12 వేలు ఇస్తున్నామని అన్నారు. గత పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. గ్రామ సభల ద్వారా గ్రామాలకు అధికారులను పంపిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫాంహౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోందని చెప్పారు.

### నిరంతరం కృషి చేస్తాం..

"ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి. రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డులు కోసం ఎదురుచూపులు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. రైతు భరోసాతో ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వానిది విడదీయరాని అనుబంధం. రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదలుపెట్టింది కాంగ్రెస్సే. 2024 ఆగస్టు 15న రూ.21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. 25.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21వేల కోట్లు జమ. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే 55,147 ఉద్యోగాలు ఇచ్చాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### కాళేశ్వరం మూడేళ్లకే కూలింది..

"ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి. ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించినప్పుడు ఆ పదవి ఎందుకు. మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది. ప్రాజెక్టుల కోసం భూ సేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించా. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే.. ఏం పదవి ఉందని అంటున్నారు. కేసీఆర్ కుటుంబం వల్లే మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబం అంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు. కేసీఆర్ తన కుటుంబానికి, బంధువులకు పదవులు ఇచ్చారు. కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు. పేదలంతా ఎక్కడ ఉన్నా.. రేషన్‌కార్డు తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేసీఆర్ పేరు తీయకుండా ఒక్క ఉపన్యాసం అన్న ఇచ్చావా..



-మొదటిపేజీ తరువాయి

కూడా మోసం చేశాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఆదివారం జరిగిన గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గజ్వేల్ చరిత్రలో చరిత్రలో ఈ ఐదేళ్లు స్వర్ణయుగం అనే చెప్పాలని అన్నారు. నా భూతో న భవిష్యత్ ఇంత గొప్ప అవకాశం ఏ సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు, ఏ కౌన్సిలర్‌కు.. ఎవరికీ దొరకని అదృష్టం మీకు దొరికిందని గజ్వేల్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ఐదేళ్లలో గజ్వేల్ దశ దిశ మారిందని హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ రూపు రేఖలు మారినాయని.. ఎన్నిరోజులైనా గజ్వేల్ చరిత్రలో మీ పేరు నిలిచిపోతుందని చెప్పారు. ఈ ఐదేళ్లలో సాగునీరే కాదు తాగు నీరు కూడా వచ్చిందని.. గజ్వేల్‌కు రింగ్ రోడ్డు, హైదరాబాద్ తర్వాత ఆరు లైన్ల రింగ్ రోడ్డు రావడం చిన్న విషయం కాదని తెలిపారు. ఒకనాడు ఇడుపు కాగితాలను వేదికైన పాండవుల చెరువు.. ఈ రోజు పిల్లా పాపలతో కలకళలాడుతుందని హరీశ్‌రావు తెలిపారు. ఒక అద్భుతమైన టూరిజం కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. గజ్వేల్‌కు జిల్లా ఆసుపత్రి వచ్చింది.. రైలు వచ్చింది.. విద్య.. వైద్యం.. మౌళిక సదుపాయాలకు అన్నిటికీ కేంద్రంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ రకంగా గజ్వేల్ దశ దిశ మార్చిన కేసీఆర్ నాయకత్వంలో కౌన్సిలర్లుగా పనిచేయడం ఇది మీ అందరి అదృష్టమని వ్యాఖ్యానించారు. ఎంత పని చేసినా ఇంకా కొంత పని మిగిలే ఉంటుందని.. ప్రజలకు కొరత ఉంటుందని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క పనైనా జరిగిందా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చింది.. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి బంద్ అయిపోయిందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. మొదలు ప్రజాపాలన దరఖాస్తు అన్నరని.. మొన్ననేమో కులగణన పేరు మీద సర్వే అని దరఖాస్తులు పెట్టించిండని.. ఇప్పుడేమో గ్రామసభల పేరు మీద మల్ల దరఖాస్తులు అంటుండు.. అప్లై.. అప్లై.. నో రిప్లై.. అన్నట్లు అయిపోయిందని ఎద్దేవా చేశారు. ఇయ్యాల రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుండని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆనాడు ఏ దరఖాస్తు లేకుండా కేసీఆర్ సంక్షేమ పథకాలు ఇయ్యలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ 11 విడతల్లో 73 వేల కోట్ల రూపాయలు రైతు బంధు ఇచ్చిండని తెలిపారు.13 లక్షల మందికి లక్ష రూపాయల చొప్పున తిప్పలు పడకుండ కళ్యాణ లక్ష్మి ఇచ్చినామని.. ఏ దరఖాస్తు లేకుండా 57 ఏళ్లకే ఆసరా పెన్షన్ ఇచ్చారని చెప్పారు. ఏ పథకాన్ని అయినా దరఖాస్తు లేకుండా కేసీఆర్ అందరికీ అందించారని పేర్కొన్నారు. దరఖాస్తుల పేరు మీద పెదల ఉసురు తీసుకుంటున్నవు తప్పా.. చేసిందేం లేదని మండిపడ్డారు.

## హైదరాబాద్‌లో హెల్త్ హబ్



నగరంలో వైద్యం కోసం ఇతర దేశాల నుంచి వచ్చే సంఖ్యా ఏటా పెరుగుతోంది. కారణం అత్యాధునిక వైద్య సదుపాయాలు తక్కువ ఖర్చుతో అవుతుండడమే.

హైదరాబాద్?లో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇతర దేశాలతో పోల్చితే ఇక్కడ చికిత్సలు తక్కువ ఖర్చుతో అవుతాయి. దీంతో ఇక్కడ వైద్యం చేయించుకునేందుకు విదేశీయుల భారీగా వస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో హెల్త్? టూరిజం హబ్? ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ వైద్య ప్రమాణాలు పర్యాటక ప్రాంతాల విశిష్టతలు ఒకే చోట ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఫోర్త్? సిటీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వైద్యం, పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తోంది

రంగారెడ్డి జిల్లా రెవెన్యూ పరిధిలో ఐటీ, పరిశ్రమలతో పాటు వైద్యారోగ్యశాఖల అధికారులు హెల్త్?టూరిజం హబ్?ను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి 20 కిలోమీటర్ల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల వివరాలను సేకరిస్తున్నారు.

ఒకేచోట 200 నుంచి 1000 ఎకరాల భూములుంటే బాగుంటుందన్న ఆలోచనతో అధికారులు ఎక్కువ స్థలాలున్న ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నారు.

విశాలమైన రహదారులు, మౌలిక సదుపాయాలు సులభంగా కల్పించడం, రవాణా సౌకర్యాలు, 24 సాఫీగా రాకపోకలు కొనసాగించేందుకు అనువుగా హెల్త్?టూరిజం హబ్?ను ఏర్పాటు చేయనున్నారు.

అధికారులు రూపొందించిన నివేదికలను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించాక హెల్త్?టూరిజం హబ్? విధివిధానాలు ఖరారయ్యే అవకాశముంది.

**పర్యాటక ఆకర్షణలు :**

ఇప్పటికే కొత్వాల్?గూడలో ఎకో పార్కు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా శంషాబాద్-తుక్కుగూడ-పెద్ద అంబర్?పేట-ఓఆర్ఆర్ మార్గానికి సమాంతరంగా అటవీశాఖ మూడు పార్కులను అభివృద్ధి చేసింది. వీటికి అదనంగా ఉదయం నుంచి రాత్రి వరకూ కార్యకలాపాలు కొనసాగించే ఫన్‌జోన్, రెస్టారెంట్లను ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

శంషాబాద్ విమానాశ్రయ పరిసరాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో కలిసి ఉద్యానాలు, గేమింగ్ జోన్ల ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలన్న యోచనలో ఉన్నారు.

ఆసుపత్రులు, పర్యాటక ప్రాంతాలు పక్కపక్కనే ఉంటే విదేశీ రోగులు, వారితో వచ్చే కుటుంబ సభ్యులతోపాటు శివారు ప్రాంతాల్లో ఉంటున్నవారికి ఆహ్లాదకరంగా ఉంటుందని యోచిస్తున్నారు.

ప్రధానంగా వారికోసమే : హెల్త్‌టూరిజం హబ్‌లో ఆసుపత్రులు నిర్మించేందుకు ఆసక్తి ప్రదర్శించే ప్రైవేటు, కార్పొరేటు ఆసుపత్రులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వనుంది. వీటిని ప్రధానంగా విదేశాల నుంచి వచ్చే రోగుల కోసం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తెలిపింది. హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పొరేటు ఆసుపత్రుల్లో ఇప్పటికే ఆఫ్రికా, మధ్యప్రాచ్యదేశాల నుంచి రోగులు వస్తున్నారు. అందుకు ఈ దేశాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల నుంచి హెల్త్‌టూరిజం పేరుతో వచ్చే రోగులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. వీటికి అదనంగా ఎయిమ్స్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాన్ని కూడా చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.

## సంపాదకీయం

# పౌరసత్వం కోసం ప్రసవాలు


పుట్టిన దేశాన్ని వీడి అమెరికాలోనే శాశ్వత నివాసం ఏర్పర్చుకున్న వాళ్లు కోకొల్లలు. పౌరసత్వం కోసం శతవిధాలా ప్రయత్నించేవాళ్లు తండోపతండాలు. అది వాళ్ల హక్కు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అమెరికా పౌరసత్వం అనివార్యమని భావించే తల్లిదండ్రులున్నారు. ఆ మోజు ఎంతటి విపరీత ధోరణికి దారితీస్తున్నదంటే భావితరాల భవితవ్యాన్ని కూడా అంధకారంలో పడేసేందుకూ అమెరికాలోని భారతీయ పౌరులు వెనుకాడటం లేదు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో పుట్టే పిల్లలకు ఆ దేశ పౌరసత్వం వస్తుంది. దీన్ని యూఎస్ బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అంటారు. అమెరికాకు వలసవెళ్లిన వారికి అక్కడ పిల్లలు పుడితే వారికి జన్మతః పౌరసత్వం వస్తుంది. 1868లో అమెరికా 14వ సవరణ ద్వారా ఈ హక్కును ఆ దేశ రాజ్యాంగంలో చేర్చారు. ఇప్పుడు ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి స్థానికంగా పిల్లలు పుడితే తమ దేశం పౌరసత్వం ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఈ విధానం ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానున్నది. అంటే ఫిబ్రవరి 19 వరకు పుట్టే పిల్లలకు మాత్రమే పుట్టుకతో అమెరికా పౌరసత్వం వస్తుంది. అందుకే 'అమ్మ' ఆత్మ ఆతృతపడుతున్నది. 7, 8 నెలల గర్భిణులుగా ఉన్న తల్లులు ముందస్తు ప్రసవాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా, భారత జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాలోని భారతీయ మహిళలు 2 రోజులుగా ప్రసూతి దవాఖానలకు పోటెత్తుతున్నారు. 7 నెలలు నిండని గర్భిణులు కూడా ప్రసవాలకు ప్లాన్ చేస్తున్నట్టు అమెరికాలోని భారతీయ వైద్యులు ఆ కథనాల్లో పేర్కొంటున్నారు. అమెరికాలో హెచ్-1బీ, ఎల్-1 తాత్కాలిక వీసాలపై లక్షల మంది జీవిస్తున్నారు. వీళ్లంతా అమెరికాలో శాశ్వత పౌరసత్వం కోసం ఇచ్చే గ్రీన్‌కార్డు కోసం నిరీక్షిస్తున్నారు. 'తాము ఆరేండ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నామని, ఇదొక్కటే తమకు స్థిరత్వాన్ని ఇవ్వగలదు' అని ప్రియా అనే ఓ గర్భిణీ చెప్తున్నది. తమ బిడ్డ అమెరికాలో పుడితే జన్మతః పౌరసత్వం వస్తుందని ఎదురు చూశామని, ట్రంప్ నిర్ణయంతో భయాందోళనకు గురైనట్టు ఆమె తెలిపారు. 'చాలా త్యాగాలు చేసి అమెరికా వచ్చామని, కానీ, ట్రంప్ నిర్ణయంతో దారులు మూసుకుపోయాయనే భావన కలుగుతున్నది' అని ఓ తండ్రి చెప్తున్నారు. 'తమకు పుట్టే బిడ్డ ద్వారా పౌరసత్వం వస్తుందని భావించామని, ఇప్పుడు తమకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది' అని ఆయన ఆందోళన చెందుతున్నాడు. పిల్లల ద్వారా పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు చాలా రిస్క్ చేస్తున్నారు. నెలలు నిండకున్నా ముందస్తు ప్రసవాల కోసం సిద్ధమవుతున్నారు. దీనివల్ల తల్లీ బిడ్డలిద్దరికీ ప్రాణాపాయమని వైద్యులు చెప్తున్నా, పౌరసత్వమే జీవిత పరమావధిగా వారు భావిస్తున్నారని అక్కడి వైద్యుల మాటల్లో స్పష్టమవుతున్నది. అంటే, ఇప్పుడు పౌరసత్వం కోసమే ముందస్తు ప్రసవాలకు మొగ్గు చూపడం వల్ల.. ప్రసవం సమయంలో సమస్యలు గట్టెక్కినా.. ఆ తర్వాత పరిస్థితి ఏమిటి? నెలలు నిండని బిడ్డ జీవితాంతం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఊపిరితిత్తులు ఎదగకపోవడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన సవాళ్లతో బాధపడాల్సి ఉంటుంది. ఉన్న ఊరు కన్నతల్లి వంటిదని మన పెద్దలు ఏనాడో చెప్పారు. బతుకుదెరువు కోసం ఎవరు ఎక్కడికి వెళ్లి జీవించినా తిరిగి రావాల్సింది సొంత గ్రామానికే. అయినా ప్రపంచం కుగ్రామమైన నేపథ్యంలో ఎవరు ఎక్కడ నివసిస్తే ఏమున్నది. అమెరికా పౌరసత్వ మోజులో పడి నిండు గర్భిణుల ప్రాణాలను పణంగా పెట్టడం భావ్యమేనా? భావితరాల బతుకు ను ప్రశ్నార్థకం చేయడం సమంజసమేనా? ముమ్మాటికీ కాదు. అందుకే%శా% మాతృ దేశానికి దూరంగా జీవిస్తున్న భారతీయులు కనీసం మాతృత్వపు మాధుర్యాన్నైనా ఆస్వాదించాలి. ఎవరో దయతలచి ఇచ్చే పౌరసత్వం కోసం కన్న పేగును దూరం చేసుకోవద్దు. కడుపు కోతను మిగుల్చుకోవద్దు. అమ్మతనాన్ని అవహేళన చేయవద్దు.

# దావోస్‌లో ఏపీ బ్రాండ్ ధగ ధగ!



రాష్ట్రం అపారమైన అవకాశాలకు గని అని, సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని దావోస్ సదస్సులో చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను ఆయన తెలియజేసారు. ప్రపంచ దేశాలకు చెందిన వ్యాపార దిగ్గజాలు, వివిధ దేశాల అధినేతలు పాల్గొనే దావోస్ ఆర్థిక సదస్సు పెట్టుబడులు ఆకర్షించేందుకు అద్భుతమైన అవకాశమున్న చోటు. ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసే అద్భుతమైన వేదిక కూడా. మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఆర్థిక నిపుణులు, పాత్రికేయులు పాల్గొనే అతి కీలకమైన సమావేశం అది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం రాష్ట్రంలో పెట్టుబడులు సాధనే లక్ష్యంగా దావోస్‌లో వివిధ వ్యాపార దిగ్గజాలతో వరుస భేటీలయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించి పారిశ్రామికీకం ఇను కొత్త పుంతలు తొక్కించేందుకు, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలను ఒప్పించి రాష్ట్రానికి రప్పించడానికి భగీరథ ప్రయత్నం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు ప్రతిష్ఠాత్మకమైన ప్రపంచ ఆర్థిక ఫోరాన్ని చంద్రబాబు వేదికగా చేసుకున్నారు. ఏపీ అపారమైన అవకాశాల గని అని, వ్యవసాయ ఉత్పత్తులు, 1,053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, దేశంలో మరెక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేస్తామని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను దావోస్ వేదికగా ఆయన తెలియజేసారు. 74 ఏళ్ల వయస్సులో దావోస్‌లో గడ్డ కట్టే చలిలోనూ పర్యటించి దేశాధినేతలతోను, బిల్‌గేట్స్ నుంచి టాటా గ్రూపు చంద్రశేఖరన్, తదితర వ్యాపార దిగ్గజాలతో సమావేశమవుతూ ఐటీ నుంచి ఏఐ వరకు, విస్తృతంగా పెట్టుబడుల వేట సాగించారు చంద్రబాబు. మాజీ సీఎం జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దావోస్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ అడ్రస్ గల్లంతు అయి రాష్ట్రం నుంచి దావోస్‌లో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం మాట దేవుడెరుగు. ఉన్న కంపెనీలను వెళ్లగొట్టడమే పనిగా జగన్ ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలు, కొత్త పెట్టుబడులకు ఉన్న అవకాశాలను దూరం చేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి దావోస్ సదస్సులో మళ్లీ ఏపీ బ్రాండ్ ధగ ధగ లాడింది. రాష్ట్రానికి పెట్టుబడులను, కంపెనీలను ఆకర్షించే లక్ష్యంతో దావోస్ పెవిలియన్లలో వరస సమావేశాలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విరామం లేకుండా గడిపారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీకి ఏపీ గమ్యస్థానంగా మారిన తీరును దిగ్గజ కంపెనీలకు చెప్పి, సానుకూల స్పందనను రాబట్టారు. హైడ్రోజన్ హబ్, డేటా సెంటర్లు, గూగుల్ క్లౌడ్ విస్తరణ, వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిశ్రమ హోదా, ఇలా రాష్ట్రాభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తున్న విధానాన్ని దావోస్ వేదికపై ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేశారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ యాజమాన్యాలతో చంద్రబాబు బృందం వరుస సమావేశాలు నిర్వహించింది. రాష్ట్రంలో రీసెర్చి సెంటర్ ఏర్పాటుకు స్విస్‌మెన్ సంస్థ ముందుకొచ్చింది. ఇన్నోవేషన్ హబ్‌లు, ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అడ్వాన్స్‌డ్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు ఓర్లికాన్ మొగ్గుచూపింది. ఏఐ సెంటర్ల ఏర్పాటుపైనా ఆసక్తిని చూపింది. అడ్వాన్స్‌డ్ సీలింగ్ సొల్యూషన్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని ఆంగ్స్ ఫిస్టర్ సంస్థను చంద్రబాబు కోరగా, ఆ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. రీసెర్చి టెక్స్‌టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్‌టైల్స్ కంపెనీ ముందుకొచ్చింది. ప్రపంచంలోనే అదిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్స్క్... ఏపీలోని సముద్రతీరం పట్ల ఆసక్తి చూపి త్వరలోనే పర్యటనకు వస్తామని హామీ ఇచ్చింది. విశాఖ, తిరుపతిలో కార్యకలాపాలను ప్రారంభించాలన్న చంద్రబాబు ఆహ్వానానికి సిస్కో సానుకూలంగా స్పందించింది. తిరుపతి, విశాఖలో సెమికండక్టర్ యూనిట్లను స్థాపించే విషయమై త్వరలో నిర్ణయం తెలుపుతామని దక్షిణ కొరియాకు చెందిన ఎల్జీ కెమ్ సంస్థ సీఈవో పిన్‌హక్ చియోబ్ తెలిపారు. కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ రాష్ట్రంలో పండ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సానుకూలత ప్రదర్శించింది. విశాఖ, అమరావతిలో గూగుల్ డిజైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరగా, గూగుల్ క్లౌడ్ సీఈవో కురియన్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రాన్ని పెట్రోలియం హబ్‌గా మార్చే దిశలో భాగస్వాములమవుతామని పెట్రోనాస్ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో పెప్సికో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చైర్మన్ స్టీవెన్ కెహోూ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆరోగ్య, విద్యారంగాల్లో కొత్త ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా మార్చే అంశాన్ని మిలిండా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను కలిసి చంద్రబాబు చర్చించారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నోస్టిక్స్‌ను నెలకొల్పేందుకూ, ఏఐ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు బిల్‌గేట్స్ సమ్మతి తెలిపారు. యువతకు బంగారు బాటలు వెయ్యాలని దావోస్‌లో పెట్టుబడుల కోసం వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలయ్యారు ఐటీ మంత్రి లోకేష్. యువతకు ఉపాధి అవకాశాల్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో నాలుగు రోజులు విరామం లేకుండా దావోస్‌లో పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు, సీఈఓలతో వరుసగా సమావేశమయ్యారు. కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్‌తో మంత్రి లోకేష్ సమావేశం అయి ఏపీని ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగంలో డీప్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం అనే విషయాన్ని స్పష్టం చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో 22 లక్షల చదరపు అడుగుల కోవర్కింగ్ స్థలం అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ వృద్ధి వ్యూహాలు, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం లాంటి ద్వితీయశ్రేణి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించమని లోకేష్ కోరగా, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు రవికుమార్. సంస్థలో పనిచేస్తున్న 80వేల మంది ఉద్యోగులను టైర్-1, టైర్-2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించాం. గ్లోబల్ స్కిల్ ఇనీషియేటివ్‌లో భాగంగా జెనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అట్లాగే విద్యారంగంలో ప్రపంచస్థాయి శిక్షణకు సహకరించాలని వరల్డ్ ఎకనమిక్ పోరం న్యూఎకానమీ, సొసైటీ విభాగం ఎంగేజ్‌మెంట్, ఆపరేషన్స్ విభాగాధిపతి రవి గుత్తాను మంత్రి లోకేశ్ కోరారు. ఏపీలో విద్యారంగంలో గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించేందుకు సహకరించాలని, పరిశ్రమల పరంగా అధునాతన శిక్షణ కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లను ఏర్పాటు చేయమని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్‌ను ఛాంపియన్‌గా నిలపాలని లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంతో పోటీ పడుతున్నారు.

# పెట్టుబడుల గమ్యస్థానం తెలంగాణ




రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరాన్ని ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు... ఇలా అనేక అంశాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ వేదికగా ఆవిష్కరించారు. దావోస్ కేంద్రంగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు-2025లో గత ఏడాదితో పోలిస్తే తెలంగాణకు నాలుగు రెట్లు అధికంగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ఆసక్తి చూపించాయంటే ఆ ప్రయత్నంలో ప్రభుత్వం భారీ విజయం సాధించినట్టే. నాయకత్వ కృషి ఎంతో ఉంటే తప్ప పెట్టుబడులు రావు. నమ్మకం కలగందే పెట్టుబడులకు సంస్థలు కూడా ముందుకు రావు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' అన్న నినాదంతో అనుసరిస్తున్న విధానాలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు దోహదపడ్డాయి. అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం దావోస్‌లో అడుగుపెట్టిన క్షణం నుంచి నిరంతరం శ్రమించింది. పరిమితమైన సమయంలో క్షణం తీరికలేకుండా ప్రపంచ దిగ్గజాలతో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రి మాటల్లో చెప్పాలంటే 'తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించడం ద్వారా అధిక పెట్టుబడులను ఆకర్షించాం. గత ఏడాది మా ప్రభుత్వం రూపొందించిన అనుకూల విధానాలే దీనికి కారణం' అన్నారు. ఆయన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు తెలంగాణ పేరు ప్రపంచ వేదికలపై వినిపిస్తోంది. ఏకంగా రూ.1,78,950 కోట్ల విలువ చేసే పెట్టుబడులు తెలంగాణకు రావడమంటే ఆషామాషీ కాదు. వీటితో దాదాపు 50 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. దావోస్‌లో 'కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్' అన్న అంశంపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన సదస్సులోను, 'రీఇమేజింగ్ అర్బన్ మొబిలిటీ%-%ట్రెండ్స్, ఇన్నోవేషన్స్ అండ్ ఆపర్చునిటీస్%-%2030 అండ్ బియాండ్' అన్న అంశంపై భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), హెచ్‌ఎంసీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులోను తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలు, లక్ష్యాలను ప్రపంచ దిగ్గజాల ముందు ముఖ్యమంత్రి స్పష్టంగా ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ రంగంలో శరవేగంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకోవడంలో రాజీవ్‌గాంధీని, సరళీకృత ఆర్థిక విధానాలతో దేశానికి మార్గనిర్దేశకులైన పీవీ నరసింహారావును, అలాగే హైదరాబాద్‌లో ఐటీ రంగ విస్తరణకు చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలు, హైదరాబాద్ ఒక మహానగరంగా విస్తరించడానికి విస్తృతమైన మౌలిక సదుపాయాలు కల్పించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాంటి నేతలు చూపిన బాటను కొనసాగిస్తామని, దేశాన్ని ఐదు ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి సంకల్పానికి తెలంగాణ వంతుగా నిలబడతామనీ దావోస్‌లో రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. మూడు పార్టీలకు చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకే వేదికపైన మాట్లాడిన సందర్భంలో కూడా రేవంత్‌రెడ్డి తన వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీపడతామన్నారు. మూడు రాష్ట్రాల నుంచి గలగలా పారే కృష్ణా, గోదావరి నదులతో పోలుస్తూ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా మూడు రాష్ట్రాలూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన నాయకుడు రేవంత్‌రెడ్డి. ఆ మాటలు ప్రపంచ ఆర్థిక సదస్సు మోడరేటర్ సమీర్ శరణ్‌నే కాదు.. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలను కూడా ఆకర్షించాయి. మూడు రోజుల దావోస్ పర్యటనలో రేవంత్‌రెడ్డి ఇదే ఒరవడిని కొనసాగించారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన స్పీడ్ ఒక అసెట్. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం గత ఏడాది కాలంలో దూరదృష్టితో అమలు చేస్తున్న ప్రణాళికలు పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగిస్తున్నాయి. కొత్తగా డేటా సెంటర్ల ఏర్పాటు లేదా విస్తరణకు ఆయా సంస్థలు చొరవ చూపడానికి అదీ ఒక కారణమే. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను అందరికన్నా ముందుగా అందిపుచ్చుకుని హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి సదస్సును నిర్వహించడమే కాకుండా, ప్రత్యేకంగా ఏఐ సిటీ నిర్మించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆ రంగంలో విస్తరించాలన్న సంస్థల్లో విశ్వాసాన్ని పెంచింది. హైదరాబాద్ కేంద్ర బిందువుగా డేటా సెంటర్లను నెలకొల్పడానికి ఐటీ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయంటే, అందుకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా నిలుస్తున్న తీరు ఆయా సంస్థలకు నమ్మకం కలిగిస్తున్నది. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీల మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలను అందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరగడం, కాలుష్య కారక వాహనాలను తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో అర్థమవుతుంది. మూసీ ప్రక్షాళన కూడా హైదరాబాద్ నగర భవిష్యత్తుకు ఒక బృహత్తరమైన ప్రణాళిక. కొందరు కావాలని కూల్చివేతలుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేసినప్పటికీ మరో వంద సంవత్సరాల పాటు హైదరాబాద్ కాలుష్య రహిత, పర్యావరణ హితమైన నగరంగా విలసిల్లాలని చేపట్టిందే మూసీ పునరుజ్జీవం. కాలుష్య కాసారంగా మారిన మూసీని ప్రక్షాళన చేసి, ఈ మహానగర నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, నల్గొండ ప్రజల సాగునీరు వంటి అనేక విషయాలతో ముడిపడిన అంశాలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరాన్ని ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు... ఇలా అన్ని విషయాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ వేదికగా ఆవిష్కరించారు.

# ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రిక్రియేషన్ క్లబ్ గది నిర్మాణం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల కేంద్రంవెల్దండ రిక్రియేషన్ క్లబ్ సభ్యుల కోరికమేరకుఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.5,00,000/-(ఐదు లక్షల రూపాయలతో) అదనపు గది నిర్మాణం పూర్తి చేసి. ఆదివారం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా.వి ఆర్ సి క్లబ్ మెంబెర్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ సంధర్బంగా.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ తో కార్యవర్గ సభ్యులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,తాజా మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, వి ఆర్ సి క్లబ్ మాజీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, సురేష్ రెడ్డి సీనియర్ సభ్యులు విజేందర్ రెడ్డి, బచ్చు రామకృష్ణ,మాజీ కార్యదర్శి ఉప్పు ఆంజనేయులు నూతన అధ్యకులు శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో పాటు క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని రఘుపతి పేట గ్రామంలో ప్రజా పాలన లో భాగంగా 4 పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు అర్హులకు కాకుండా అనర్హులనీ సంక్షేమ పథకాలలో ఎంపిక చేస్తే అధికారులను సస్పెండ్ చేశామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పొల్యూషన్ కమిటీ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, మార్కెట్ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, కొండల్, ఎంపీడీవో వెంకట్ రాములు, అధికారులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం ఆమన గల్,వెల్దండ,కల్వకుర్తి పట్టణాలల్లోని ఐక్యత ఫౌండేషన్ కార్యాల యాల్లోఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించి 76వ గణతంత్ర దినోత్సవ జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాల లో,సీనియర్ నాయకులు ధనంజయ, మండ్లీ రాములు,రచ్చ శ్రీరాములు ఖాదర్,ఖాదర్,శ్రీనివాస్ రెడ్డి,అనిల్ గౌడ్,రాజశేఖర్,మల్లయ్య,మహేష్,కొండల్ రెడ్డి,రఘు,యూసుఫ్,గణేష్, శేఖర్,శ్రీపతి,శ్రీను లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు భరోసా



### చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని తొటపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మూడు కుటుంబాలను పరామర్శించి వారి పిల్లల చదువుకు పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిస్తానని చెప్పడంతో పాటు మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.అదేవిధంగా ఎల్లికట్ట గ్రామంలోని చెన్న కేశవ స్వామి దేవాలయానికి మరియు హనుమాన్ దేవాలయానికి తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు మధు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు గణేష్ మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు బీమయ్య, గుమకొండ రాజు, కిషోర్, రామకృష్ణ, ఆంజనేయులు, పూరి రమేష్, ప్రవీణ్, కృష్ణ, నాగరాజు, పర్వతలు, ఆనంద్, శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ సుశీల హనుమంత్ యానాక్, రమేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా పథకాల అమలు

## వందలాదిగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పంపిణి.

## ప్రోసిడింగ్స్ అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

## జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** ఇందిరమ్మ రాజ్యంలో నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ పథకాల పండుగ కొనసాగుతోందని, ఒక్కో గ్రామంలో వందలాదిగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు గ్యారెంటీ లైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ప్రోసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలం అప్పాయిపల్లి, గోపాల్పేట మండలం చెన్నూరు, ఏదుల మండలం చీర్కపల్లి, రేవల్లి మండలం తలుపునూరు గ్రామాలలోని లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పల్లె ప్రాంతాల్లో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా అప్పయిపల్లి గ్రామానికి చెందిన 148 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చెన్నూరు గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, చీర్కపల్లి గ్రామంలో 41 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు, తలుపునూరు గ్రామంలో 128 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఓకే రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశా రు.గ్రామాలలో అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు అవుతాయని,అదేవిధంగా సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని, భూమిలేని నిరుపేదలైన రైతు కూలీలకు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున అందిస్తోందని తెలిపారు.అర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందలేదని నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు.అధికారులు గ్రామాలలో విచారణ చేపట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాల లబ్ధిని చేకూర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.గ్రామంలో పాఠశాల విద్యార్థులు ప్రతి కాలనీలో ర్యాలీ లు గా తిరుగుతూ గ్రామ పంచాయతీ, పాల సెంటర్ దగ్గర యువజన సంఘాల వద్ద జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో,గ్రామ పెద్దలు యువజన సంఘం సభ్యులు పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల కేంద్రాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు.రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను కాపాడుకుంటూ ప్రాథమిక విధులను నిర్వహిస్తూ మనమంతా దేశ అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమం లో,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ 76 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



### మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ 19వ వార్డు లో ఘన తంత్ర దినోత్సవ%శీ% వేడుకలు కాలనీ ప్రజలతో కలిసి ఘనంగ నిర్వహించడం జరిగింది.ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని అందుకు మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, నాయకులు సాదిక్ , ముజ్జు, షకీల్ ,సోఫి, ఖయ్యుమ్, సుభాని,జమీల్,అలీం,సూరి,నదీమ్,ఖలీల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయలో జాతీయ జెండాను ఎగరవేసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఐక్యత పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



### కాంగ్రెస్ పార్టీ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మహిళలకు వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈసందర్భంగా మాట్లాడుతూజిభారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీగణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుఈ కార్యక్రమంలో,ప్ర పధానోపాధ్యాయుడుకృష్ణారెడ్డి .యాదయ్య .ఎల్లమ్మ .మీసాల కుమార్ .రాములు రామచంద్రి. చంద్రశేఖర్. గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ దుర్గయ్యపల్లి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అగ్నిధార న్యూస్ (రామగుండం):** రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ రమణారెడ్డి హాజరై విజేతలకు బహుమతులను అందించారు అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు గణితంలో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న ఒకటవ తరగతి విద్యార్థి ఆదిత్య కు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. విద్యార్థులందరూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా ఎదగాలని పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక మ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# రాజ్యాంగం ద్వారానే సర్వ హక్కులు

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** భారత రాజ్యాంగం ద్వారానే మనందరికీ సర్వహక్కులు లభించాయని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఆదివారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కుల, మత ,వర్గ, భేదం లేకుండా దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వం సాౠత్రుత్వంతో జీవించాలని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి సార్వసత్తాక సార్వభౌమ సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశంలో అంబేద్కర్ పుట్టకుంటే, గొప్ప రాజ్యాంగాన్ని అందించకుంటే పేదల బతుకుల్లో ఈ మాత్రమైనా వెలుగులు ఉండేవి కావని అన్నారు. స్వతంత్రానికి పూర్వం 200 ఏళ్లుగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో భారతదేశం ఉందని, బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలనలో నిరంకుశ త్వంతో నియంతృత్వంతో, స్వేచ్ఛ సమానత్వం లేక అనేక ఇబ్బందులు పడుతూ దేశ ప్రజలు బానిసలుగా బ్రతకాల్సిన పరిస్థితి ఉండేదని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. అంతకంటే ముందు మనువాదమే రాజ్యాంగంగా చలామణి అయ్యిందని, బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులకు తప్ప.. మిగిలిన కులాల, జాతుల ప్రజలకు ఎలాంటి హక్కులు ఉండేవి కావని అన్నారు. మనిషిని మనిషిగా కూడా గుర్తించలేదని, మహిళలు అయితే బానిసలకే బానిసలుగా బతికారని ,స్త్రీలకు నేడు ఆస్తి, విద్య, రిజర్వేషన్లు లభించాయంటే అవి పెరియార్, పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల త్యాగాల ఫలితమే అని తెలిపారు. భారతీయ మూలవాసులకు జీవించే హక్కుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, అస్తిత్వం, ఆత్మగౌరవాలు దక్కాయంటే అది రాజ్యాంగం కల్పించిన వరం అని అన్నారు.. 1950 కంటే పూర్వం భూమ్మీద ఎవరికీ చట్టబద్ధమైన హక్కుల్లేవని, అలాంటిది రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడం కారణంగానే ఈ మాత్రం గర్వంగా జీవిస్తున్నామని తెలిపారు..మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు అలాగే ప్రజల పక్షాన పత్రికల్లో స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కును సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ అడ్వైజర్ ముక్క సుదర్శన్, ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధారవేణి మధు, దుర్గం నరసయ్య జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్ మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి, పీకే రామయ్య కాలనీ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సేవలు అభినందనీయం..



## ప్రముఖ న్యాయవాది, బి.వి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ బూజల వెంకటేశ్వర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** నిస్వార్థంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని ప్రముఖ న్యాయవాది,బివిఆర్ ట్రస్ట్ చైర్మన్ బూజల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలో పనిచేసే పలువురు జర్నలిస్టులను శనివారం ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మా మల్యాల బాలస్వామి, రామకృష్ణారెడ్డి,నరసింహ రాజ్,బిగ్ టీవీ అరుణ్, ఎన్టీవీ అంజి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో అర్హత గల వారికి సంక్షేమ పథకాలు

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్:** ఉమ్మడి గండీడ్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో ప్రొసీడింగ్ల పంపిణీ: ప్రజా ప్రభుత్వం లోఅర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మహమ్మదాబాద్ మండలంలోని చిన్నయ పల్లి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంచుకుని అర్హులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెంచులకు ఇల్లు నిర్మిస్తామని ఉన్న వాటిని కూల్చివేశారని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వారందరికీ ఇండ్లునిర్మించుకునేందుకు ఒక్కొక్క ఇంటికి రూ.6 లక్షలు మంజూరు చేస్తున్న మని తెలిపారు. గ్రామానికి కొత్తగా 127 రేషన్ కార్డులు, 150 ఇండ్లు, 32 మంది ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక అయ్యారని అన్నారు. వారందరికీ ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. అంతకుముందు గండీడ్ మండలంలోని జానం పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామంలో 66 కొత్త రేషన్ కార్డులు, 98 రైతు భరోసా ప్రొసిడింగులు14 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 66 కొత్త రేషన్ కార్డులు 82 ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగులు అందజేశారు. లబ్ధిదారులందరూ ఇండ్లు నిర్మించుకునేలా కృషి చేయాలని స్థానిక నాయకులకు ఎమ్మెల్యేసూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శత్రు నాయక్, ఎంపీడీవో దేవన్న,తహసిల్దార్ తిరుపతయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, ఎంపీ ఓ నరేందర్ రెడ్డి, ఏవో నరేందర్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సాయి తేజ రెడ్డి, మోహన్ నాయక్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 26. :** మందమర్రి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న సంజయ్ గాంధీ విగ్రహం ముందు, యాపల్ ప్రాంతంలో.. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అలాగే నార్లాపూర్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్, జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి లక్ష్మణ్ , ప్రభాకర్ రావు, నేరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, మండ భాస్కర్, గడ్డం రజిని, ఎండి జమీల్, సంగి సదానందం, కనకం రాజు, బూడిద శంకర్ ,పైడిమల్ల నర్సింగ్, ఎండి పాషా, మహంతు, అర్జున్, మంకు రమేష్, ఎండి సుకూర్, జమాల్పూర్, నర్సోజి,ఎండి నాయి%శీ%, కడారి వీరస్వామి, ఎర్ర రాజు, పోచంపల్లి లక్ష్మి, కవిత, గోలేటి లక్ష్మి , శేఖర్, తిరుమల్, ఉదయ్, మాయ, తిరుపతి, కిరణ్, సవానందం,యాకూబ్, ఇసాక్, జావిద్ ఖాన్, సామ్యూల్, గడ్డం శ్రీనివాస్, రాజేష్, శ్రీనివాస్, తదితర పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



## డి ఎల్ పి ఓ రఘునాథ్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** చిన్నంబాయి మండల ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ గా విచ్చేసిన వనపర్తి జిల్లా డీఎల్పిఓ పల్లా రఘునాథ్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాల మేరకే ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు తహసిల్దారు ఇక్బాల్ ఎంపీడీవో రమణారావు 176వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా భారత జాతీయ పతాకాన్ని లాంఛనంగా ఎగరవేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పథకాలు ముఖ్యమైనవి నాలుగు లబ్ధిదారులైన ప్రజలకు అధికారలాచనాలతో ఇందిరమ్మ ఇండ్ల సంబంధిత పత్రాలను ప్రభుత్వ అధికారులు అందజేయడం జరిగింది

# సింగరేణిలో గణతంత్ర వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 26.:** జనరల్ మేనేజర్ కార్యాలయంలో మరియు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో.. 76 వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్,సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి.స్వరూపరాణి దేవేందర్ విచ్చేసారు.

అనంతరం గాంధీజీ,బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటోలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఎస్ %డ% పి సి సిబ్బంది, ఆర్ ఆర్ టీ సిబ్బంది, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జి. ఏం. మాట్లాడుతూ ...కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత పై మరియు కంపెనీ సంక్షేమాల గూర్చి ప్రసంగించారు.అనంతరం మందమర్రి ఏరియాలోని 12 మంది ఉత్తమ ఉద్యోగులను,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.అనంతరం డాన్సులలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం. విజయ్ ప్రసాద్,ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరి ఎస్. సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్ , పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, జి.ఎం ఆఫీస్ అధికారులు, సిబ్బంది, అన్ని గనుల డిపార్ట్మెంట్ అధికారులు, సంక్షేమ అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో.. ఘనంగా.. గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 26.:** 76వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, మున్సిపల్ కార్యాలయం లో.. మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు జాతీయ పతాకావిష్కరణ చేసినారు.అనంతరం వారు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందరూ కొనసాగించాలని, వారి అడుగుజాడలలో నడవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సందీప్, రెవిన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఇన్చార్జి టిఎంసి రఘురాం, 24 వార్డుల ఆర్పీలు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ :** మండలంలోని దేశాయిపల్లి ఎక్స్ రోడ్ లో శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ లో న 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జిహెచ్ఎం నర్సింహారెడ్డి పాల్గొన్నారు మరియు దేశాయిపల్లి మాజీ సర్పంచ్ రఘువర్ధన్, గఫర్ ఖాన్, పాఠశాల చైర్మన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నరసింహారెడ్డి సార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాలలో నైపుణ్యం సంపాదించాలని మరియు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులలో దేశభక్తిని క్రమశిక్షణని పెంపొందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతో అందరిని అలరించారు ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థినిలకు బహుమతులు అందివ్వడం జరిగింది ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగమణి, ప్రవళిక, సువర్ణ, , కృష్ణమ్మ, నాగమణిషా, కల్పన పాషియోద్దీన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రెస్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# బి ఎస్ పి ఆధ్వర్యంలో.. ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 26. :** మందమర్రి పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో.. చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో.. జెండా ఆవిష్కరణ చేసి, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, రాష్ట్ర కార్యదర్శి కాదాసీ రవీందర్, మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినటువంటి దినోత్సవం జనవరి 26 గణతంత్ర దినోత్సవం అని అంటారని, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అందరు ఐక్యతతో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజ్యాధికారం లక్ష్యంగా అందరు ఐక్యంగా ఉండి, రాజ్యాధికారం సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,సింగతి రంగనాథ్,రామిల్ల రాజేష్,గోపిశెట్టి రాజేష్, బోర్లకుంట రాజలింగం, గొల్లపెల్లి ఓదెలు, కర్రేవుల వినయ్, జస్వంత్, శౌర్య ,తేజ, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్ కాలనీ) గోదావరిఖని:** 16 డివిజన్ గణేష్ నగర్ లోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ హాజరై కిరణ్ కుమార్ తో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది కిరణ్ కుమార్ ,రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.... జనవరి 26 రాజ్యాంగం అమలు అయిన రోజు అని రిపబ్లిక్ డే విశిష్టత గురించి యువతకు విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు సురేందర్, లింగయ్య ,సంపత్ సుజాత, బజరంగ్దళ్ టౌన్ ప్రెసిడెంట్ కంబాల విక్కీ ,భజరంగ్దళ్ వైస్ ప్రెసిడెంట్ ఆకోజి శివ సాయి, బజరంగ్దళ్ కార్యకర్తలు గుర్రాల కిరణ్ తేజ,సాయిప్రవీణ్,సాయికుమార్ ,మహేష్ ,నవీన్,వంశీ ,నిరంజన్ అనిల్,సాయి ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**అగ్నిధార న్యూస్ మంథని :** ఎందరో అక్షర యోధులను సమాజానికి అందించి, సామాజిక అసమానతల పై అక్షర సమరాన్ని పూరించిన మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎస్ఎల్బీ గార్డెన్ లో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశంలో అధ్యక్షులుగా అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు సమ్మయ్య, కోశాధికారిగా తగరం రాజు, ఉపాధ్యక్షుడి బర్ల సంపత్, సహాయ కార్యదర్శిగా గంధం అంజి బాబులను సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, అంకరి ప్రకాశ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొమురోజు చంద్రమోహన్, మోత్కూరి శ్రీనివాస్, లక్కాకుల నాగరాజు, పెండ్యాల రాం కుమార్, కంది కృష్ణారెడ్డి, బాసాని సాగర్, వొజ్జల శ్రీనివాస్, దొరగొర్ల రవి, కాసారపు రవి, చిలువేరి మహేందర్, మాటేటి కుమార్, లింగాల సురేష్, బండారి సమ్మయ్యలు పాల్గొన్నారు.

## 8వకాలనీలో ప్రవేటు ఉపాధ్యాయులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల



**అగ్నిధారన్యూస్8ఇంక్లైన్ కాలనీ** 8 ఇంక్లైన్ కాలనీలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల్ని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... ముందుగా మీ అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని మీలో ఒక్కడిని ప్రైవేటు ఉపాధ్యాయ ఆధ్యాత్మిక సమస్యలపై మీ వెంట ఉండి మీ సమస్యను పరిష్కారం చేయగలగా శక్తి నాకు ఉందని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా మీవెంటే ఉంటానని మీ ప్రాంత వాసిని అని ప్రాంతంలో పది సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా అధ్యాపకులుగా పనిచేశానని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మీలో మీలో ఒకడిని గెలిపించుకోవాలని ఉపాధ్యాయులను వేడుకున్నారు కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, అకాడమిక్ హైలెట్స్ పబ్లిక్ స్కూల్ యజమాన్యం ఉపాధ్యాయులు, కాకతీయ టెక్నో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 8వ కాలనీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్ 8ఇంక్లైన్/ కాలనీ గోదావరిఖని :** 8వ కాలనీ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక శిర్కే బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మందల కిషన్ రెడ్డి, గూడెల్లి రామచందర్, పులి రాకేష్, పాషా, అనిల్ రెడ్డి, మరియు టిబిజికేఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,కుమార్ నాయక్, లలిత ,సుజాత, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** పెద్దల్లి తేజస్వి ప్రకాష్,ప్రత్యేక ఆహ్వానితులుగా, కృష్ణానగర్ శ్రీరామ యూత్ వద్ద, మరియు సంజయ్ నగర్, 5 ఇంక్లైన్ లైన్ ప్రభుత్వ స్కూల్, సంజయ్ నగర్ ప్రభుత్వ స్కూల్లో వద్ద, జెండాను ఆవిష్కరించి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి, బుక్స్, పెన్నులు, బహుమతులుగా ఇచ్చారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈరోజు నుండి 4 పథకాలనుప్రవేశపెడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మరియు భారతీయ జీవిత బీమా సంస్థ రామగుండం శాఖ కార్యాల ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా శాఖా కార్యనిర్వహణాధికారి జి.నరసింహ చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ కడిపాక శ్రీనివాస్ ,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మాదాసు నాగేంద్ర కుమార్ ,లియాఫి యూనియన్ అధ్యక్షులు గుడి కందుల రవి,ప్రధాన కార్యదర్శి కటకం సతీష్ ,కోశాధికారి అంబాల బాబు మరియు ఏజెంట్లు దామోదర్, జనగాం సదయ్య చింతల శ్రీనివాస్, జెవి రమణారావు, ఎస్. రమేష్, పోలే రాజు, చింతం శ్రీనివాస్, అధిక సంఖ్యలో ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

## రొంపికుంటలో ప్రజా పాలన గ్రామ సభ..!

### - లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత
### - అధికార - ప్రతి పక్షాల మధ్య ఘర్షణ

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మండలంలోని రొంపికుంట గ్రామాన్ని నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి పైలెట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసిన అధికారులు ఆదివారం గ్రామ పంచాయతి కార్యాలయం ముందు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం కోసం మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. మొదటగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించిన అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. రైతు భరోసా మినహా.. కొత్త రేషన్ కార్డులు - 10 మందికి, రెండోవ సంక్షేమ పథకంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - 10 మందికి. ఇందిరమ్మ ఇండ్లు - 10 మందికి చొప్పున మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతు భరోసాకు సంబంధించి ఎలాంటి మంజూరు పత్రాలు పంపిణీ చేయలేదు, కొత్త పట్టా పాసు పుస్తకాలు 2025 జనవరి 1 వరకు పొంది ఉన్న వారు రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి, మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఎంపీవో భాస్కర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్లు

**నల్గొండ :** తెలంగాణలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రకరకాల పథకాలు అమలు చేస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో వినూత్న పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే తమ లక్ష్యమని పదే పదే చెప్తున్న ప్రభుత్వం.. మహిళలంతా తమ కాళ్ల మీద తాము నిలబడాలన్న ఆలోచనతో అందరికీ ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే.. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా.. మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన మహిళలకు.. ఉచితంగా కుట్టు మిషన్లను అందించనున్నారు. అర్హులైన వారు నేరుగా ఆన్‌లైన్‌లోనే అప్లై చేసుకునే అవకాశం ఉంది. అయితే ఈ కుట్టుమిషన్లను ఇప్పటికే కుట్టుపనిలో ట్రైనింగ్ పొందిన.. ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైనులు, పార్సీ లాంటి మతాలకు చెందిన మైనార్టీ మహిళలకు మాత్రమే ఇస్తారు.

# ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** 76వ రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాజీ నగర్ లో షాపింగ్ కాంప్లెక్స్ జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్మక్కాన్ సింగ్ హాజరై జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భారత స్వాతంత్రం కోసం మహనీయుల త్యాగ ఫలితం సందర్భంగా రాజ్యాంగం ద్వారా హక్కులను భారతీయులకు హక్కులను కల్పించిన రోజు అని బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వారానే సాధ్యమైందని ఎమ్మెల్యే తెలిపారు.వారి ఆశయాలను ప్రతి పౌరుడు వారి అడుగుజాడల్లో నడవాలని జాతి నవనిర్మాణం కోసం పాటుపడాలని ముఖ్యంగా యువత ముందుకు ఉండాలని కోరారు అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ నేడు ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఎల్లప్పుడూ తోడ్పడాలని కోరడంజరిగింది.ఈకార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్,కాలువ లింగస్వామి, మహంకాళిస్వామి,రవికుమార్,సుజాత మల్లయ్య, ఎల్లయ్య, ముస్తఫా, ఓదెల యాదవ్, శంకర్,రాజేష్, సింహాచలం, బాలరాజ్ కుమార్, గడ్డం శేఖర్, సాంబమూర్తి ఉమాదేవి, రాజమణి, , గట్ల రమేష్, చుక్కల శ్రీనివాస్, యుగేందర్, గుంపుల తిరుపతి రమేష్,సత్యనారాయణ, నాజీముద్దీన్, ఎండి యాకూబ్,గుమ్మడి రవి, అల్లి శంకర్, శివ,ఆడెపు రవి, శంకర్,నాగభూషణం గౌడ్, సర్వేష్,రాజిరెడ్డి, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

# ముువ్వన్నెల జెండాను ఎగరవేస్తున్న బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

### భారతదేశం కోసం జీవించుదాం....
### అమరుల ఆశయాలను పాటిద్దాం
### రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** భారతదేశ ప్రధాని, ప్రపంచం గర్వించదగిన నేత నరేంద్ర మోడీ పాలనలో మువ్వన్నెల జెండా మురుస్తున్నది అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసి ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ...... గత 11 సంవత్సరాలుగా ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా భారత్ ప్రగతి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో నిలుస్తున్నది. అని సంస్కృతి, సాంప్రదాయాల కీర్తికి అగ్రరాజ్యాలు సైతం నేడు సెల్యూట్ చేయడం శుభ పరిణామం అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో నెంబర్ 1గా నవభారత్ అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. ప్రతి భారతీయుడు దేశం కోసం జీవించాలని అన్నారు. దేశ ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులుగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి భారతీయుడు పాటించాలి అని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బల్మూరి అమరెందర్ రావు,పిడుగు కృష్ణ, మహేష్ మండల అధ్యక్షులురమేష్ ,భూమయ్య,

స్వామి,కుమార స్వామి, రాజ్ కుమార్ చారి, విశ్వాస్, సత్యనారాయణ,రాకేష్,ఆకాశ్ గౌడ్,అజయ్,ఉషాల్ చిరంజీవి,ప్రవీణ్,గంగరాజు,గజ్జెల బాస్కర్,చిలువేరు కుమార్, బరిగలప్రసాద, ఎనగంటి రమేష్, దొంతుల భీమయ్య, రఘు ,శ్యామ్, అశోక్,దుర్గ దిలీప్,భాగ్ హుస్సాన్,అనగంటి సుమంత్,సాగర్,సింగారం శీకాంత్,హర్ష,చింటు,కిరణ్,విజయ్,ఉరగొండ అపర్ణ,జక్కుల పద్మ,దాసరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ న్యాయం చేయాలి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఊరూరా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరికి నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన పథకాలు అందజేస్తామంటూ చెప్పిన పాలకులు.. రాత్రికి రాత్రే .. మండలానికి ఒక్క గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ ఎంపిక,చేసి ఆ ఒక్క గ్రామానికే పథకాలను పరిమితంచేయడం ప్రజలను మోసం చేయడమేనని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తాటికొండ శంకర్, మేకల సంపత యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, చిందం తిరుపతి, నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, కొయ్యడ కుమార్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, కొయ్యడ సతీష్, మల్లారపు అరుణ్ కుమార్, విశ్వతేజలు ఆరోపించారు. రాత్రికి రాత్రే సర్వేలు నిర్వహించి మచ్చుకు పథకానికో పది మంది చొప్పున అర్హులను ఎంపిక చేశారని, మిగితా జాబితా చదువుతే అసలు లోగుట్టు ఏమిటి తెలిసిపోయేదన్నారు. అందుకే అధికారులు సంక్షేమ పథకాల అసలు అర్హుల జాబితాలను పూర్తి స్థాయిలో చదవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేసేందుకే గుట్టుగా జాబితాను ఉంచారని ఆరోపణలు వ్యక్తం చేశారు. పాలకులు చెప్పేదొక్కటి చేసేదొక్కటి అనేది ప్రజా పాలన గ్రామ సభల ముందు.. తర్వాత వ్యవహరించిన తీరే ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఇప్పటికైన అన్ని గ్రామాల్లోని అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించేలా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి//గోదావరిఖని:** జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో 76వ భారత గణతంత్ర దినోత్సవ ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదరపు న్యాయమూర్తి డాక్టర్. శ్రీనివాస రావు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ స్వారీకా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాజ్యాంగం లోని హక్కుల కొరకు అందరికీ వర్తించేలా న్యాయవాదులు నిరంతరం తమ కక్ష దారుల కొరకు పోరాటాలు చేస్తూ ఉంటారు అన్నారు. అప్పుడప్పుడు మానసిక ఉల్లాసం కొరకు ఆటలు ఆడడం వల్ల మానసిక ప్రశాంతతను ఆనందాన్ని పొందుతారని తెలిపారు. బార్ అసోసియేషన్ నిర్వహించిన గేమ్స్, స్పోర్ట్స్ లో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి స్వారిక కు బార్ అసోసియేట్ ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సతీష్, జవ్వాజి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రామటంకి శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మహేందర్, లింగస్వామి, సంతోష్, భాను, వరలక్ష్మి, పద్మజ, గుజ్జేటి సత్యనారాయణ ,ఏజీపీలు బి శాంతన్ కుమార్, నడిపెల్లి కిషన్ రావు, సౌజన్య పాండురంగారావు గారు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికార - ప్రతిపక్షాల మధ్య ఘర్షణ..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మిగిలిన అర్హులైన లబ్దిదారులకు ఎప్పుడు మంజూరు పత్రాలు ఇస్తారు.. వారి పేర్ల జాబితా ఈ సభలోనే చదివి వినిపించాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. అర్హుల సంఖ్య మొత్తం ఎంతమంది ఉన్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు సభలో గందరగోళ పరిస్థితి నెలకుంది. ఈ క్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 269 మంది ఉన్నారని వెల్లడించారు. మిగితా వారి జాబితా కూడ తప్పని సరిగా ఇదే సభలో చదవాలని పట్టుపట్టారు. ఈ క్రమంలోనే ఆ సభలో వేదిక ముందు కూర్చోన్న కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్, బీజేపీ నాయకులతో వాగ్వివాదానికి దిగారు. అధికార ప్రతిపక్షాల నాయకుల మధ్య వాదోపావాదాలతో ఘర్షణ చోటు చేసుకుంది. అప్పటికే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెద్ద సంఖ్యలో సభ ప్రాంగణంలో ఉన్న పోలీసులు ఆందోళన చేయకుండా తరుచూ సద్దుమణిగించే ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. అయినా అధికార ప్రతిపక్షాల నాయకుల మధ్య ఘర్షణ కాస్తా రచ్చరచ్చగా మారింది. పోలీసులు ఇరు పక్షాల నాయకులను అక్కడి నుండి పంపించారు. పనిలో పనిగా అధికారులు సభను ముగించేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడానికి వేదిక వద్దకు రాగా గ్రామ పంచాయతి కార్యలయంలోకి వెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు మండల ప్రత్యేక అధికారి బయటకు రావాలని నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో వేదిక వద్దకు వచ్చి బీఆర్ఎస్ నాయకుల వద్ద నుండి వినతి పత్రాన్ని స్వీకరించారు. ఒక్క గ్రామానికి కాకుండా అన్ని గ్రామాల్లో నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వినతి పత్రంలో ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజాప్రతినిధుల మధ్య ఫైట్

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలకమైన ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం. ఏజెన్సీ ప్రాంతంతో పాటు దక్షిణ అయోధ్యగా పిలువబడే ప్రాంతమిది. ఇలాంటి పుణ్యక్షేత్రాల్లో పోలీస్ పోస్టింగ్ ఉంటే రాజకీయ, అధికారులతో పరిచయాలు పెరుగుతాయి. దర్శనాలు చేయించి అధికారులను మచ్చిక చేసుకోవచ్చు. అక్కడ పోస్టింగ్ వస్తే చాలు.. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడైనా కావాల్సిన పనులు చేయించుకోవచ్చు. అలాంటి పోస్టింగ్ కోసం పైరవీలు భారీగా సాగుతాయి.అయితే ఆ పైరవీలు ఇప్పుడు భద్రాచలంలో ఇద్దరునేతల మధ్య పంతాన్ని రాజేశాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొదెం వీరయ్య ఓటమి పాలైయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు కొద్దిరోజులకే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అప్పటి వరకు పోదెం వీరయ్య వర్సెస్ తెల్లం వెంకట్రావుగా ఉండే రాజకీయాలు ఒక్కసారిగా.. ఒకే పార్టీలో రెండు వర్గాలుగా మారిపోయాయి. పొదెం వీరయ్యకు భట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయి. కార్పొరేషన్ పదవి కూడా తెచ్చుకున్నారు. తెల్లం వెంకట్రావుకు మంత్రి పొంగులేని శ్రీనివాస్‌తో మంచి సాన్నిహిత్యం ఉంది.వీళ్లద్దరి మధ్య ఉన్న పంతానికి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పోస్టింగ్‌లే కొలమానంగా మారిపోయాయి. గత ప్రభుత్వంలో భద్రాచలం పోస్టింగ్ కోసం ఆర్ వెంకటేశ్వర్లు ప్రయత్నించి విఫలమయ్యారు. కొత్త ప్రభుత్వం రాగానే ఎట్టకేలకు భద్రాచలం పోస్టింగ్ తెచ్చుకున్నాడు. అయితే ఆయన బాధ్యతలు చేపట్టి నెల రోజులు కాకముందే ఆర్ వెంకటేశ్వర్లకు బదిలీ ఆర్డర్ వచ్చేసింది. ఈయన బదిలీ వెనుక పొదెం వీరయ్య హస్తం ఉందని లోకల్ టాక్. సంజీవ రావు అనే పోలీస్ ఆఫీసర్ కోసమే.. వెంకటేశ్వర్లను బదిలీ చేయించారని ప్రచారం జరిగింది. సీఐ సంజీవరావు వచ్చి ఏడాది కూడా కాలేదు. ఈయనకు కూడా బదిలీ ఉత్తర్వులు రానే వచ్చేశాయి. దీని వెనుక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వ్యూహం ఉందనే గాసిప్ బలంగా వినిపిస్తోందిసీఐ సంజీవరావు ప్లేస్‌లో బరపాటి రమేశ్ అనే పోలీస్ ఆఫీసర్‌ను తీసుకుని వచ్చారని లోకల్ గాసిప్.

# కలెక్టరేట్ లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

## చిన్నారుల అభినందించిన అదనపు కలెక్టర్ డి.వేణు



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి- 26:** సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రత్యేకంగా అభినందించారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు

అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, ఈ ప్రదర్శనల కోసం కృషి చేసిన ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సాంస్కృతిక సారథి కళాకారుల సైతం జైసభక్తి గేయాలను పాడే వీక్షకుల లో ఉత్సాహం నింపారని అదనపు కలెక్టర్ అభినందించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...**గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకాల్వల నోబల్ స్కూల్ విద్యార్థినులు దేశ భక్తి గేయాల మీద చేసిన ప్రదర్శనలు వీక్షకులను కట్టి పడేసాయి. హమ్ ఇండియా వాలే గేయం పై పెద్దపల్లి మహాత్మా జ్యోతి భా పూలె గురుకుల విద్యార్థినులు, రంగీలా గేయం పై పెద్దపల్లి గీతాంజలి పాఠశాల విద్యార్థినులు, ఇదే మన భారతం గేయం పై పెద్ద పల్లి గాయత్రి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆసాంతం దేశ భక్తి గేయాలను పాడుతూ వీక్షకుల లో ఎప్పటికప్పుడు జోష్ నింపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు, సాంస్కృతిక సారధి కళాకారులకు అదనప కలెక్టర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తాం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**కాట్నపల్లి, శివ పల్లిలో సంక్షేమ పథకాలు ప్రారంభం.**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**





**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్, ఎలిగేడు, జనవరి 26:**ప్రభుత్వం ప్రారంభించిన 4 నూతన పథకాలను క్రమ పద్ధతిలో చివరి లబ్ధిదారుడి వరకు అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామాలలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 4 నూతన పథకాలకు ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అర్హులను ఎంపిక చేసి , సదురు వివరాలను పారదర్శకంగా గ్రామ సభలో ప్రవేశపెట్టి ఆమోదించుకొని అమలు చేస్తున్నామని అన్నారు.

గ్రామ సభలో ప్రవేశపెట్టిన ప్రాథమిక జాబితా పై వచ్చిన అభ్యంతరాలను మరోసారి విచారించి అర్హత ఉంటేనే అమలు చేస్తామని, అదే సమయంలో పథకాలు రాలేదని అందిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలను లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఎటువంటి పరిమితి లేకుండా రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. కాట్నపల్లి గ్రామంలో 650 రైతులకు దాదాపు 50 లక్షల వరకు రైతులకు సాయం అందుతుందని అన్నారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీలు 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీలను 50 మంది గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తున్నామని అన్నారు. కాట్నపల్లి గ్రామాలలో 176 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని, అర్హులకు రేషన్ కార్డులు వస్తాయని, 4 పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఎంపిక కాని పక్షంలో ఎటువంటి ఆందోళన చెందకుండా మండలం ఎంపీడీవోకు దరఖాస్తు చేస్తే మరొకసారి పరిశీలించి తప్పనిసరిగా పథకం అమలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించామని, గత పది సంవత్సరాలలో ఒక ఇండ్లు కూడా శివపల్లి గ్రామానికి ఇవ్వలేదని అన్నారు. శివపల్లి గ్రామంలో నేడు 213 మందికి ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట కొంత ఆలస్యమైనప్పటికీ నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని, శివపల్లి గ్రామంలో 73 కుటుంబాలను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రయోజనాలకే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు



**అర్హత ఉన్న చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు.**

**13 వేల 638 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,**

**12 వేల 705 నూతన రేషన్ కార్డులు జారీ.**

**11 కోట్ల 29 లక్షల సబ్సిడీతో 3 లక్షల 80 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా.**

**విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ.**

**గణతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**





**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి -26:**ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమి కి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని, కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 54 కోట్ల 93 లక్షల సబ్సిడీనీ ప్రభుత్వం భరించి లక్ష 30 వేల 273 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15 కోట్ల 54 లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో డిఎస్సీ 2024 ను విజయవంతంగా నిర్వహించుకొని 78 మందికి నియామక పత్రాలు అందించామని అన్నారు.పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక బస్సు డిపో ను ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది. జిల్లాలో 610 కోట్ల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ద్వారా ప్రజలకు మౌలిక వసతుల కల్పన దిశాగా అనేక ప్రతిష్టాత్మకమైన పనులు చేపట్టామని అన్నారు. అమృత్ 2.0 క్రింద రామగుండం కార్పోరేషన్ పరిధిలో దాదాపు 312 కోట్లు ఖర్చు చేస్తూ సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల క్రింద 144 కోట్లు ఖర్చు చేస్తు అవసరమైన సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ది పనులను చేపట్టామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. 116 కోట్ల 74 లక్షల రుణాలు పంపిణీ:గణతంత్ర దినోత్సవ సందర్భంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల 11 లక్షల 50 వేల రూపాయలు, మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62 లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, ం పాల్గొన్నారు.

# నోబెల్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహనీయుల త్యాగాలు మరిచిపోకూడదు.**

**మహనీయుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి.**

**ప్రతి విద్యార్థికి దేశభక్తి మెండుగా ఉండాలి.**

**పాఠశాల కరస్పాండెంట్ ఎర్రోజు మోహనరాజా.**

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎర్రోజు ప్రణీత.**







**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** దేశవ్యాప్తంగా ఆదివారం రోజు 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు పురస్కరించుకొని, పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం పెద్ద కలవల గ్రామంలోని నోబెల్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ ఎర్రోజు మోహనరాజా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎర్రోజు ప్రణీత.. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మోహనరాజా.. మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ పాలన నుండి దేశ ప్రజలకు విముక్తి కలగడానికి పోరాడిన యోధులను గుర్తు చేశారు . వారి పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించిందన్నారు. ఆరోజు నుండి స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటామన్నారు. భారతదేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు 1950 జనవరి 26 అన్నారు. ఆరోజు నుండి గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు జరుపుకుంటామన్నారు. ప్రతి విద్యార్థి స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. స్వాతంత్ర్యం కోసం జాతీయ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, సంఘీభావం, శాంతి, సౌభ్రాతృత్వం లాంటి గొప్ప ఆదర్శాలను ప్రతి విద్యార్థి ఆచరించాలన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మిఠాయిల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కొలువు కోసం డీప్

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ వేగం పుంజుకుంది. తాము ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాదిలో 55 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రైవేటు కొలువులపై దృష్టిపెట్టారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వంలో ప్రైవేటు సంస్థల్లోనూ అర్హులకు ఉద్యోగాలు ఇచ్చేలా డీఈఈటీ(డీట్) యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్ ఏఐ ఆధారంగా పనిచేస్తుంది. పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా పనిచేస్తుంది. నిరుద్యోగులకు ఉన్న నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు ఈ డిజిటల్ ప్లాట్‌పాం కల్పిస్తుంది. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడమే లక్ష్యంగా దీనిని ప్రభుత్వం రూపొందించింది. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రైవేటు సంస్థలో నిరంతరం ఉద్యోగాల కల్పనకు ఈ డీట్ యాప్ పనిచేస్తుందిఈ యాప్‌లో ఉద్యోగ సమచారంతోపాటు స్కిల్ ప్రోగ్రామ్‌లతోపాటు అన్నీ ఒకేచోట లభించేలా డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చారు. ప్రత్యేక యాప్‌ను రూపొందించిన ప్రభుత్వం వివిధ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను అలాగే అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ తదితర వివరాలను ఈ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెస్తుంది. వివిధ అవసరాలకు తగినట్లుగా కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేసుకుంటాయి.నిరుద్యోగులతోపాటు ఫైనల్ ఇయర్‌లో ఉన్న విద్యార్థులు తమ పూర్తి వివరాలను ఇందులో నమోదు చేసుకోవడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది. వివరాలు నమోదుచేసుకున్న అభ్యర్థులకు కంపెనీలు తమ అవరసాలకు తగిన ఉపాధి అవకాశాలకు సంబంధించిన మెస్సేజ్‌లు, మెయిల్స్ పంపించడంతోపాటు కాల్స్ కూడా చేసి ఇంటర్వ్యూలునిర్వహిస్తాయి. ఈ యాప్ ద్వారా ఉద్యోగాలు కోరుకునేవారికి మాత్రమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చేవారికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. మెరుగైన స్కిల్స్ ఉన్నవారిని ఎంపిక చేసుకోవడానికి కంపెనీలకు వెసులుబాటు కలిగింది.డీట్ యాప్ ప్రస్తుతం ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది డీఈఈటీ పేరిట ఉంటుంది. దీనిని డౌన్‌లోడ్ చేసుకుని ఉద్యోగం కోసం సైన్‌ఇన్ అవ్వాల్సి ఉంటుంది. అందులో వారు అడిగిన ప్రొఫైల్ డేటాను పూర్తిచేసి దరఖాస్తులను సమర్పించాలి. యాప్‌లో లాగిన్ అయిన తర్వాత మీరు ఎలాంటి ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారో చూడాలి.వీటితోపాటే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కూడా ఈ యాప్‌లో ఉంటాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com